క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రామారావు


నూతన ప్రిన్సిపాల్ రామారావును సన్మానిస్తున్న అధ్యాపకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎకనామిక్స్ ప్రొఫెసర్ సోమపంగు రామారావు నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా ఉన్న బి.శ్రీనివాస్ నుంచి బుధవారం కళాశాలలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయనను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కోదాడ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు సైదిరెడ్డి, సైదులు, స్థానిక అధ్యాపకులు సునంద, ప్రియాంక, డాక్టర్ నగేష్, బాలరాజ్, నాగార్జున, వెంకటేశ్వర్లు, స్వాతి, నిఖిల్, శ్రీనివాస్, శ్రీకాంత్, మాలతి, మట్టయ్య, యోగి, వెంకన్న, ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

రేపాలవాసికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టాతో నాగరాజు

మునగాల : మండలంలోని రేపాల గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, విద్యార్థి నాయకుడు సొంపంగు నాగరాజు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బుధవారం పీహెచ్‌డీ పట్టా అందుకున్నాడు. పబ్లిక్, ప్రైవేటు రంగ బ్యాంకుల ఉద్యోగిపై వృత్తిపరమైన ఒత్తిడి ప్రభావం పనితీరు– ఎంపిక యొక్క తులనాత్మక అధ్యయనం అనే అంశంపై సీనియర్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు పర్యవేక్షణలో పీహెచ్‌డీ థీసిస్ సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆయనకు పీహెచ్‌డీ పట్టా అందజేసింది. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

చౌటపల్లి ఆలయాల ఇన్‌చార్జ్ ఈఓగా శంభిరెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న నాగెళ్ల శంభిరెడ్డి

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి, శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయాల ఇన్‌చార్జ్ ఈఓగా మేళ్లచెరువులోని రామాలయ ఈఓ నాగెళ్ల శంభిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఈఓ ఎంపీ.లక్ష్మణ్‌రావు నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, జూనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రవరం ఆలయానికి రూ.50,116 విరాళం


విరాళాన్ని అందజేస్తున్న దాతలు

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట బాల ఉగ్ర లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేటకు చెందిన నెల్లూరి రమేష్ –మాలతీ దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.50,116 విరాళాన్ని బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు దాతను శాలువాలతో సత్కరించారు. కట్టా పూర్ణచందర్‌రావు, నాగేంద్రమ్మ దంపతులు, సాహితీ, లాస్యశ్రీ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్‌గా బాబురావు


బాబురావుకు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన దగ్గుపాటి బాబురావు ఎన్నికయ్యారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఆ కమిటీ, మాల మహానాడు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు వీర్జాల వేణుబలరాం అధ్యక్షతన బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామకపత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఎర్రమల రాములు, తాళ్లమల్ల హుస్సేన్, పోతుల జ్ఞానయ్య, నరసింహారావు, బెంజిమెన్ శ్రీను, కోల్లపూడి దయాకర్, రాములు, మాజీ ఎంపీపీ నిర్మల సైదులు, పున్నయ్య, నరేందర్, క్రాంతి, కోటమ్మ, భిక్షం, సావిత్రి, పాల్గొన్నారు.

సిబ్బంది వర్సెస్ వీబీకేలు!

- మండల సమాఖ్య కార్యాలయంలో నిత్యం వివాదాలు
- శ్రీనిధి మేనేజర్, సిబ్బంది ఒకరిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు
- పీడీ దృష్టికి పంచాయితీ


చిలుకూరు మండల సమాఖ్య కార్యాలయం

చిలుకూరు : చిలుకూరు మండల సమాఖ్య (సంఘమిత్ర) కార్యాలయం వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. గత వారం రోజులుగా కార్యాలయ సిబ్బందికి, వీబీకేల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అవి చిలికి చిలికి గాలి వానలా మారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వచ్చే లాభాలతో సిబ్బందికి జీతాలు ఇస్తున్నామని, వారు తాము ఏం చెబితే అది వినాలని వీబీకేలు అంటున్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే వీబీకేలు తమతో గొడవలు పెట్టుకుంటున్నారని, వారికి ఎంత విలువ ఇచ్చినా మారడం లేదని కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు. ఇక ఏం జరిగిందో ఏమోగాని పది రోజుల క్రితం కొండాపురం వీబీకే.. మండల సమాఖ్య కార్యాలయలో పని చేస్తున్న సిబ్బంది ఒకరిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రెండు రోజులకు ఆమె కేసు విత్ డ్రా చేసుకున్నట్లు తెలిసింది. అయితే కార్యాలయంలో ఏపీఎంకు, సీసీలకు, వీబీకేలకు, సిబ్బంది మధ్య ఆర్థిక విభేదాలే గొడవలకు ప్రధాన కారణమని సమాచారం.

శ్రీనిధి మేనేజర్‌పై ఫిర్యాదు..

కాగా, శ్రీనిధి మేనేజర్ సైదులుపై సమాఖ్య కార్యాలయంలో పని చేస్తున్న అకౌంటెంట్ కోటేశ్వరి చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల ఫిర్యాదు చేసింది. శ్రీనిధి మేనేజర్ తన ఇంటికి వచ్చి తనను దూషించారని, దీంతో తమ ఇంట్లో కుటుంబసభ్యులకు తనకు గొడవలు జరిగాయని ఈ విషయాన్ని ఏపీఎం నర్సయ్యకు తెలిపినా పట్టించుకోలేదని, అందుకే ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. అయితే ఈ విషయాన్ని కోటేశ్వరి జిల్లా పీడీ అప్పారావుకు విన్నవించినట్లు తెలిసింది. కాగా, శ్రీనిధి మేనేజర్ వీబీకేలందరిని వెంట తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాట్లాడి వచ్చాడు. ఆ తర్వాత జరిగిన ప్రత్యేక సమావేశంలో కూడా గొడవలు నిత్యాకృత్యమైనట్లు తెలిసింది.

నేడు ప్రత్యేక సమావేశం..

మండల సమాఖ్య కార్యాలయంలో పలు తీర్మానాలు చేసేందుకు శ్రీనిధి మేనేజర్, ఏపీఎం మండల స్థాయిలో వీబీకేలతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. కాగా, సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చేయనున్నారు.. ఏ గొడవలకు దారి తీస్తుందోనని పలువురు వీబీకేలు అంటున్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి కార్యాలయంలో జరుగుతున్న గొడవలపై విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే లక్ష్య సాధన సాధ్యం


నీటిశుద్ధి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరరావు

పాలకవీడు : విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలు సాధించగలుగుతారని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరరావు అన్నారు. పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా బుధవారం జాన్‌పహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి ఆర్వో ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా నర్లెంగుల గూడెంలో గల ముత్యాలమ్మ ఆలయం ఆవరణలో రూ. 2 లక్షలతో చేపట్టిన సీసీ ఫ్లోరింగ్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు భూక్యా గోపాల్, మాళోతు మోతీలాల్, నర్సింహారావు, వాజిద్, జ్యోతి, ఉపాధ్యాయులు, పరిశ్రమ సీనియర్ మేనేజర్ ఎల్.బాబురావు, సివిల్ ఇంజనీర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఏపీఓ ఉమాదేవి అన్నారు. బుధవారం బక్కమంతులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం అమలుపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కమంతులగూడెం, త్రివేణినగర్, ఎర్రగట్టు ఆవాస ప్రాంతాల్లో 2025–2026 సంవత్సరానికి గాను కూలీలకు పనుల కల్పన, పంట కాలువల మరమ్మతులు, భూమి అభివృద్ధి పనులు, తదితర పనులకు తీర్మానం చేసి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజా, హెల్త్ అసిస్టెంట్ నిర్మల, ఎఫ్ఏ వెంకటమ్మ, అంగన్‌వాడీ, ఆశా వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మునగాల : రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర, సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ పొందాలని డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. బుధవారం మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో మునగాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఎనిమిది ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, ఏపీఓ శైలజ, పంచాయతీ కార్యదర్శి డి.స్వేత, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

అయ్యప్ప మాలధారుల నిరసన


నిరసన తెలుపుతున్న అయ్యప్ప మాలధారులు

నేరేడుచర్ల : హైదరాబాద్‌లోని శంషాబాద్ మున్సిపాలిటీలో గల హనుమాన్ ఆలయంలో నవ గ్రహాల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు డిమాండ్ చేశారు. నవగ్రహాల విగ్రహాలు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ బుధవారం నేరేడుచర్లలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు, గురుస్వామి చిన్నపల్లి శ్రీను మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు కొత్తూరు వెంకటేశ్వర్లు, అయిల శ్రీను, చిట్యాల శ్రీను, అయ్యస్వామి, ఆంజనేయస్వామి, మాలధారులు ఉన్నారు.

మత్స్య సొసైటీలకు చేప పిల్లలు పంపిణీ


ప్రభుత్వం అందజేసిన చేపపిల్లలను చూపుతున్న మత్స్యకారులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం జిల్లా మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో మత్స్య సొసైటీలకు అధికారులు చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలానికి 1 లక్ష చొప్పున నియోజకవర్గంలోని ఏడు మండలాలకు రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలు అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఉపేందర్, సుమలత, ఫీల్డ్ మెన్, మల్లికార్జున్, ఫిషర్ మెన్ సతీష్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇవ్వలేదు.. మేమే కొనుక్కున్నాం


నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నె చెరువులో చేప పిల్లలు వదులుతున్న సొసైటీ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నె ఊర చెరువులో మత్స్య సొసైటీ నుంచి కొనుగోలు చేసిన 1.10 లక్షల చేప పిల్లలను బుధవారం సొసైటీ సభ్యుడు ఇంజమూరి వెంకటయ్య చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను సరఫరా చేస్తుందని ఇప్పటివరకు ఎదురు చూశామని, ప్రభుత్వం అందించకపోవడంతో తామే నాలుగు రకాల చేప పిల్లలను కొనుగోలు చేసి చెరువులో వదిలినట్లు తెలిపారు. చెరువులో కొందరు చేపలు దొంగతనంగా పట్టుకెళ్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శ్రీను, మధు, బాలకృష్ణ, హుస్సేన్, రాములు, శ్రీను, సైదులు, రాంబాబు, మట్టయ్య, వెంకటయ్య, లచ్చయ్య, నర్సయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

వేపలసింగారంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో గల ఊర చెరువులో చేప పిల్లలను బుధవారం మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి వదిలారు. కార్యక్రమంలో చెరువు సొసైటీ చైర్మన్ తోకల కృష్ణ, గోపి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంపాటి వెంకన్న

మోతె : మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన కాంపాటి వెంకన్న నియమితులయ్యారు. ఈమేరకు ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ బుధవారం వెంకన్నను నియమిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

అవిశ్వాస సమావేశం నిలుపుదల

గరిడేపల్లి : మండలంలోని సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం జరగాల్సిన అవిశ్వాస సమావేశం నిలుపుదల వేసినట్లు డీసీఓ పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. సంఘంలోని పాలకవర్గ సభ్యుల్లో మెజార్టీ సభ్యులు ఏడుగురు అనివార్య కారణాల వల్ల తమ పదవికి రాజీనామా చేయడంతో అవిశ్వాస సమావేశం నిలిపివేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఉస్మానియా మసీద్ అభివృద్ధికి కృషి చేయాలని వినతి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఉస్మానియా మసీద్ అభివృద్ధికి వక్ఫ్‌బోర్డు అధికారులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ అజీజ్ పాషా, హాజీ అబ్దుల్ మజీద్ కోరారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సీఈఓ అసదుల్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉస్మానియా మజీద్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఈఓ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలి

పాలకవీడు : విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగేలా బోధన ఉండాలని అందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. బుధవారం పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్పీలు శ్రీనివాసరావు, రషీద్, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, వీరారెడ్డి, మానస తదితరులు పాల్గొన్నారు.

క్రిబ్‌కో ఆర్‌జీబీ సభ్యుడు సత్యనారాయణకు సన్మానం


సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

గరిడేపల్లి : క్రిబ్‌కో ఆర్‌జీబీ సభ్యుడిగా ఎన్నికైన రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణను బుధవారం మాజీ సర్పంచ్ మంగళగిరి నాగరాజు తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మంగళగిరి కృష్ణ, మాజీ డైరెక్టర్ భిక్షంరెడ్డి, నకిరేకంటి యాదగిరి, గుండెపురి రమేష్, నకిరేకంటి సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజెంట్ల సిండికేట్‌తో రైతులకు ఇబ్బందులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో కొంత మంది వరికోత మిషన్ల ఏజెంట్లు సిండికేట్‌గా మారి కిరాయి పెంచడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిసాన్ సెల్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో వరి కోత మిషన్‌కు గంటకు రూ.3వేలు ఉండగా ప్రస్తుతం రూ.3500 వసూలు చేస్తున్నారని తెలిపారు. ఏజెంట్ల సిండికేట్‌ను నియంత్రించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే సమర్థవంతంగా చేపట్టాలి


మునగాల : ఆకుపాములలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ శిరీష


చిలుకూరులో ఇంటింటికి స్టిక్కర్లు వేసే ప్రక్రియను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రామచంద్రయ్య

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. బుధవారం మండలంలోని బరాఖత్‌గూడెం, మునగాల, ముకుందాపురం, ఆకుపాముల గ్రామపంచాయతీల పరిధిలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏపీఓ శైలజ, ఏఓ బి.రాజు, ఎంపీఓ దార శ్రీనివాస్, పీఆర్ ఏఈ వసంత, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

చిలుకూరు : సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను ఎన్యుమరేటర్లు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని ఆర్డీఓ సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల అధికారి రామచంద్రయ్య అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం చిలుకూరులో ఇంటింటికి స్టిక్కర్లు వేసే ప్రక్రియను వారు వేర్వేరుగా పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలను 92 బ్లాకులుగా విభజించి 92 మంది ఎన్యుమరేటర్లను, 9 మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీష్, ఎంఈఓ గురవయ్య, ఏఎస్ఓ అశోక్, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేకు సహకరించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ జోగు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వేపలసింగారంలో కుల గణన సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సమగ్ర సర్వే చేపట్టాలి

నేరేడుచర్ల : తప్పులు లేకుండా ఇంటింటి సమగ్ర సర్వేను చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో ఇంటింటికి అతికిస్తున్న స్టిక్కర్లను పరిశీలించి మాట్లాడారు. ఎన్యుమరేటర్లు పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలన్నారు. తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు ఉన్నారు.

సైబర్ నేరాల బారిన పడొద్దు


మాట్లాడుతున్న ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల : ప్రజలు సైబర్ నేరాల బారిన పడొద్దని, మూఢ నమ్మకాలను నమ్మవద్దని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని శివాజీనగర్‌లో ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీస్ కళా ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావద్దని చెప్పారు. గంజాయి అమ్మిన, కొన్నా వారి వివరాలను తెలియజేయాలని, చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. కాగా, సామాజిక రుగ్మతలు– మోసాలపై పోలీస్ కళా బృందం ఆటపాటలతో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, స్థానిక కౌన్సిలర్ లలితాభారత్, కానిస్టేబుల్ లింగయ్య, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బట్టు మధు, లయన్స్ క్లబ్, కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున ఉన్నారు.

కాలువ భూమి ఆక్రమణను అడ్డుకోవాలని వినతి

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వ భూమిని కొందరు రైతులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని, ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని హద్దురాళ్లు పాతాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరారు. బుధవారం మునగాలలో వారు విలేకరులతో మాట్లాడారు. కాలువ కట్ట భూమి ఆక్రమణతో కట్ట వెంట వాహనాలు వెళ్లక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆక్రమణ విషయమై నెలరోజుల క్రితం ఎస్సారెస్పీ ఈఈకి వినతిపత్రం ఇచ్చినా నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎన్.నరేష్, ఎం.వీరస్వామి, భిక్షం, నాగరాజు, పాల్గొన్నారు.

'వివాహితపై దాడి చేసింది ఆర్‌ఎంపీ కాదు'


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షుడు భూతం శ్రీను

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని నయానగర్‌లో వివాహితపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు భూతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం కార్యాలయంలో ఆర్‌ఎంపీలతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాహితపై దాడి చేసిన వ్యక్తి ఆర్‌ఎంపీ వైద్యుడు కాదని తెలిపారు. వివాహితపై దాడి చేసిన వ్యక్తి ఆర్‌ఎంపీ అని వస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఖాజా, కార్యదర్శి కాసాని సత్యంగౌడ్, పాలడుగు నాగరాజు, కందుల శ్రీకాంత్, శ్రీనివాస్, చారి, నాని, అంజిరెడ్డి, సైదాఖాన్, జానీ, సైదులు, కొండలు, వెంకటేశ్వర్లు, రంగా, పాషా ఉన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

కోదాడరూరల్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించబోయే రెండో మహా సభలను జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నూతనంగా వచ్చిన చట్టాలపై అవగాహన కలిగించడంతో పాటు, న్యాయవాదులు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలకు న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బొమ్మగాని శ్రీనివాస్, గట్ల నరసింహారావు, మురళీ, రమేష్, రాజారాం, శ్రీధర్, పాలేటి నాగేశ్వరరావు, అబ్దుల్‌రహీం, ఈదుల కృష్ణయ్య, రంజాన్‌పాషా, చలం తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యత్వం నమోదు


సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న రాము

హుజూర్‌నగర్ : దివ్యాంగుల హక్కుల సాధనకు పోరాడాలని వికలాంగుల సంక్షేమ సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త ఆకుల రాము అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.వీరాంజనేయులు, ఐ.పిచ్చయ్య, పి.లక్ష్మణరావు, కె.శ్రీను, బి.పుల్లయ్య, సీహెచ్.వెంకటేశ్వర్లు, రూపారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

నడిగూడెం : వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జి.పద్మావతి కోరారు. బుధవారం మండలంలోని తెల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలలకు నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్‌లు రమేష్‌బాబు, ఉమామహేశ్వరరావు, మీరాజుద్దీన్, సీఆర్పీ నందిగామ రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంబాబు, మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మునగాల : మండలంలోని రేపాలలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వికాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయరాఘవపురం, రేపాల, సీతానగరం, నరసింహులగూడెం, గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

వీధి కుక్కలను నివారించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో వీధి కుక్కలను నివారించాలని వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. వేపలసింగారం గ్రామంలో శంభిరెడ్డికి చెందిన లేగ దూడలపై వీధికుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి మూడు గంటలపాటు శ్రమించి గాయపడిన దూడకు శస్త్ర చికిత్స చేసి కాపాడినట్లు పేర్కొన్నారు.

ట్రంప్ గెలుపుపై అభిమాని సంబరాలు

హుజూర్‌నగర్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందడంతో హుజూర్‌నగర్‌కు చెందిన ఆయన అభిమాని ఉదయ్‌కిరణ్ బుధవారం పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఇందిరా సెంటర్‌లో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వీరేష్, సుధీర్, ఉమామహేష్, నరసింహారావు, గణేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయం ఆవరణలో బుధవారం ఆలయ మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ శ్రీను గురుస్వామి తెలిపారు. అన్నదానానికి మునగాలకు చెందిన గాయం సత్యనారాయణరెడ్డి –పద్మ దంపతులు, కడారు కాంతయ్య –పద్మ దంపతులు, సూర్యాపేటకు చెందిన రంజాన్‌బీ, బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన కందిబండ సుశీలమ్మ కుమారుడు లక్ష్మణ్‌రావు –అన్నపూర్ణ దంపతులు సహకరించినట్లు ఆయన తెలిపారు. గురుస్వాములు పెంటకొట్టు సురేష్, కొమ్ము ఈదారావు, వల్లోజు వెంకన్న, దాతలు, మాలధారులు పాల్గొన్నారు.

24న మున్నూరుకాపు వనభోజన మహోత్సవం

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో ఈనెల 24వ తేదీన నిర్వహించే మున్నూరుకాపు కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు అంబటి నాగేశ్వర్‌రావు కోరారు. బుధవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు ధనుంజయనాయుడు, బాల వెంకటేశ్వర్లు, కోరాటి రామకృష్ణ, సురేష్, వీరయ్య, మహేష్, రాకేష్, రంగయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

దినసరి కూలీల వేతనాలు పెంచాలి

హుజూర్‌నగర్ : పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లుల దినసరి కూలీల వేతనాలు పెంచాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. బుధవారం పట్టణంలోని రైస్ మిల్లుల కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైసు మిల్లర్లతో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ పూర్తి అవుతున్నందున నూతన ఒప్పందం చేసుకోవాలని అన్నారు. వెంకన్న, కోటమ్మ, వెంకమ్మ, మంగమ్మ, బుజ్జి, స్వరూప, నాగమణి, సునీత, కోటేశ్వరి పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయసాధనకు పోరాడుదాం

మోతె : తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయం సాధనకు పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. బుధవారం మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, ఎర్రజెండా ఎగురవేశారు. నాయకులు కనుకుంట్ల సైదులు, కాకి మోహన్‌రెడ్డి, కోట మధుసూదన్‌రెడ్డి, పాడపంగి ముత్తయ్య, మల్లయ్య, లింగయ్య, ఉప్పలయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.